విషయసూచిక.

జొన్నాభట్ల రామకృష్ణేశ్వర శర్మ
[illegible] M.A.

శ్రీరస్తు.

శారదాంబాయై నమః

సంస్కారదీపిక.

శ్లో. బ్రహ్మస్వరూప ముదయే । మధ్యాహ్నేతు మహేశ్వరం
సాయం ధ్యాయే త్సదా విష్ణుం । త్రిమూర్తించ దివాకరం.

పునస్సంధానము.

గీ. పసుపు కుంకుమ బెల్లంబు • పండ్లు దబ్బ
వక్కలాకులు నూతన • వస్త్రములును
పల్లవంబులు బియ్యంబు • పాత్రములును
పిండి బర్హిస్సు నిధ్మముల్ • పిదప నెయ్యి
సిద్ధ మొనరించి సంకల్ప • సిద్ధుఁ డగును.

ప్రతి శుభకార్యమునకును ముందు సకలదక్షిణాతాంబూలము లను దోయిట పట్టుకొని తూర్పుముఖముగా సభ కెదురుగ నిలువబడి ఈక్రింద చెప్పబోవు ననువాకమును జెప్పి తరువాత మంత్రముతో సరస్వతీ ప్రార్థనము చేయవలెను.

మంత్ర॥ శ్రీ గురుభ్యో నమః హరిః ఓం॥ మమాగ్నే వర్చో వి హవేష్వస్తు వయం త్వేంధానాస్తనువం పుషేమ । మహ్యం నమంతాం ప్రదిశశ్చతస్రస్త్వయాధ్యక్షేణ పృతనాజయేమ । మమ దేవా విహవే సంతు సర్వ ఇంద్రావంతో మరుతో విష్ణురగ్నిః । మమాంతరిక్ష మురులో

అదితే నుమన్యస్వ ఇతి దక్షిణతః
ప్రాచీన మనుమతే నుమన్య
స్వేతి పశ్చాదుదీచీనం సరస్వ
తేనుమన్యస్వేత్యుత్తరతః ప్రాచీ
నం దేవసవితః ప్రసువేతి
సమంతం.

అదితేనుమన్యస్వ అని
దక్షిణమున పూర్వపు సమాప్తిగాను
అనుమతేనుమన్యస్వ అని
పడమట నుత్తరసమాప్తిగాను
సరస్వతేనుమన్యస్వ అని
ఉత్తరమున పూర్వసమాప్తిగాను
దేవసవితః ప్రసువ అని
ఈశాన్యము మొదలు ఈశాన్యమువరకు
నుదకము చల్లవలెను.

చతుర్గృహీతమాజ్యం గృహీ
త్వా. ఏకం, ద్వే, త్రీణి,
చత్వారి, (పంచ.)
[illegible] ధానాంతర దినము
~~[illegible]~~
[illegible] కరణా [illegible]
[illegible] (గ)రుడాక్షే భూర్భు
[illegible] కరేణాభ్యాం మన్త్రాభ్యాం హోమస్య -

అనగా ఒకటి, రెండు, మూడు, నా
అనుట ఇష్టాజ్య హోమములైన వ్యా
నాహుతు లన్నిటికిని నాల్గుసార్లు స్రువ
ముతో స్రుక్కునందు గ్రహించుకొని
మంత్రాంతమందు హోమము చేయు
చుండవలెను. పంచార్షేయులైనచో
నైదుసార్లు గ్రహించుచుండవలెను.

మం॥ అయాశ్చాగ్నేస్యనభిశస్తిశ్చ సత్యమిత్వమయా అసి

అయసా మనసా ధృతో యసా హవ్యమూహిషే యానో ధేహి భేషజ

స్వాహా। అయసేగ్నయ ఇదం నమమ।

మం॥ (స్రువేణాజ్యమాదాయ) భూర్భువస్సువస్స్వాహా। ప్ర

పతయ ఇదం నమమ।

మం॥ మహాహవిర్ హోతా। సత్యహవిరధ్వర్యుః। అచ్యు

పాహ్యగ్నేత్ । అద్యాతమనాదవద్యాః । అనాధృష్య ప్రతిధృష్య
శ్చయజ్ఞస్యాభిగరాః । అయానస్యధుర్గాతా । వాచస్పతే హృద్విధేనామన్ ।
విధేమతే నామ । విధేస్త్వమ స్మాకం నామ । వాచస్పతి సోమం మ
పాత్ । మాదైవ్యస్తంతు శ్ఛిదిమాప్మనుష్యః । నమోదివే । నమః
పృథివ్యై స్వాహా । వాచస్పతయే బ్రహ్మణ ఇదం నమమ ।

మం॥ మనోజ్యోతిర్జుషతాం మాజ్యం విచ్ఛిన్నం యజ్ఞగ్ం సమిమం
దధాతు । యాఇష్టా ఉషసో నిమ్రుచశ్చ తాస్సందధామి హవిషా ఘృతేన
స్వాహా । ఉషసో నిమ్రుగ్భ్య ఇదం నమమ । ౪

మ॥ యదస్మిన్ యజ్ఞేంతర గామమాత్రతః కర్మణో వా ।
అనయా ఆహుత్యా తచ్ఛమయామి సర్వం తృప్యంతు దేవా
ఆవృధంతాం ఘృతేనస్వాహా । దేవేభ్య ఇదంనమమ॥ ౫

మం॥ త్రయస్త్రిగ్ంశత్తం ... యేసంతన్వతే । యఇమం యజ్ఞ
గ్ం స్వధయాదదంతే తేషాంఛిన్నం ప్రతేత ద్దధామిస్వాహా ఘర్మో
దేవాగ్ం అప్యేతుస్వాహా । దేవేభ్య ఇదంనమమ ॥ ౬

మం॥ తంతుంతన్వన్రజసో భానుమన్విహి జ్యోతిష్మతః పథోరక్ష
ధియాకృతాన్ । అనుల్బణం వయత జోగువామపో మనుర్భవ జనయాదై

వ్యం జనగ్గ్ స్వాహా । అగ్న యేతంతు మత ఇదంనమమ ॥

మం॥ ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజాగృహ్యేనమిష్టాపూర్తే సగ్ంసృజే ధామయంచ । పునః కృణ్వగ్స్త్వాపితరం యువానమన్వాతాగ్ం సీత్వ యితంతు మేతగ్స్వాహా । అగ్న యేతంతు మత ఇదంనమమ ॥

మం॥ ఉదుత్తమం వరుణపాశ మస్మదవాధమం విమధ్యమగ్గ్ శ్రథాయ । అథావయమాదిత్య వ్రతేతవానాగసో అదితయే స్యామ స్వాహా । వరుణాయాదిత్యా యేదం న మమ ॥

మం॥ ఉద్వయంతమసస్పరి పశ్యంతో జ్యోతిరుత్తరం । దేవం దేవత్రా సూర్య మగన్మజ్యోతిరుత్తమగ్గ్స్వాహా । సూర్యా యేదం న మమ ॥

౧౦

మం॥ ఉదుత్యం జాతవేదసం దేవం వహంతికేతవః । దృశే విశ్వాయ సూర్యగ్స్ స్వాహా । సూర్యాయేదంనమమ।

౧౧

మం॥ చిత్రం దేవానాముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః । ఆప్రాద్యా వాపృథివీ అంతరిక్షగ్ం సూర్య ఆత్మాజగతస్తస్థుష శ్చస్వాహా । సూర్యాయేదం నమమ॥

౧౨

మం॥ అగ్నే త్వ్యవర్త్నభిన ఆవర్త స్వాయుషావర్చసా । సన్యా

మేధయా ప్రజయా ధనేన స్వాహా । అగ్నయే౽భ్యావర్తిన ఇదం న మమ ॥

మం॥ అగ్నే అంగిరశ్శతం తే సంత్వావృతస్సహస్రం త ఉపావృతః । తాసాం పోషస్య పోషేణ పునర్నో నష్టమాకృధి పునర్నో రయిమాకృధి స్వాహా । అగ్నయేంగిరస ఇదం న మమ॥ ౧౪

మం॥ పునరూర్జా నివర్తస్వ పునరగ్న ఇషా౽యుషా । పునర్నః పాహి విశ్వతస్స్వాహా । అగ్నయ ఇదం న మమ ॥ ౧౫

మం॥ సహ రయ్యా నివర్తస్వాగ్నే పిన్వస్వ ధారయా । విశ్వప్స్నియా విశ్వతస్పరి స్వాహా । అగ్నయ ఇదం న మమ ॥ ౧౬

మం॥ (స్రువేణాజ్యమాదాయ) భూర్భువస్సువస్స్వాహా । ప్రజాపతయ ఇదం న మమ ॥ ౧౭

ద్వాదశ గృహీతేనాజ్యేన స్రుచం పూరయిత్వా ।

ఏకం, ద్వే, త్రీణి, చత్వారి, పంచ, షట్, సప్త, అష్ట, నవ, దశ, ఏకాదశ, ద్వాదశ, అని (పండ్రెం)డుసార్లు గ్రహించి

మం॥ సప్త తే అగ్నే సమిధస్సప్త జిహ్వాస్సప్త ఋషయస్సప్త ధామ ప్రియాణి । సప్త హోత్రాస్సప్తధా త్వా యజంతి సప్త యోనీరాపృణస్వా ఘృతేన స్వాహా॥ అగ్నయే సప్తవత ఇదం న మమ। ౧౮

ఉత్తరపరిషేచనము చేయవలెను. ఎట్లనగా పూర్వపరిషేచన
ములోని మూడింటికి అనుమన్యస్వయను. చోట 'అన్వమగ్గ్ స్థా' అ
ప్రసువ అనుచోట ప్రాసావీః అనిన్ని చేయవలెను.

అనేన (పునస్సంధాన) హోమేన భగవాన్సర్వాత్మకః శ్రీప
శ్వర స్సుప్రీణాతు యజ్ఞేశ్వరార్పణమస్తు।

పునఃప్రాణానాయమ్య-ప్రీత్యర్థం మహా పాపనాంతరితహో
ద్రవ్యదానం కరిష్యే।తదంగ బ్రాహ్మణపూజాం కరిష్యే। భాగిః అ
హోగంధాః। అలంకారార్థాక్షతే అక్షతాః। సంత్వక్షతాః సకలారాధనై స్స్వ
ర్చితమస్తు యజుశ్శాఖాధ్యాయినే గోత్రాయ శర్మణే ప్రతిగ్రహీత్రే శ్రీమ
గోత్రస్యనామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమ పాపనాంతరిత హో
మద్రవ్యంతుభ్యమహం సంప్రదదే నమమ। ఏతద్దానసాద్గుణ్యార్థం యథా
శక్తి దక్షిణాంతుభ్యమహం సంప్రదదేనమమ. పూర్వోక్త సంగుణ ప్రీత్య
ర్థం అనేకాహ వనాంతరితలోప ప్రాయశ్చిత్తార్థం పునరాహపనాధికా
సిద్ధ్యర్థం చ సప్త హోతారం హోష్యామి. అని ఉదకము స్పృశించి, పూ
ర్వపరిషేచనం కృత్వా చతుర్గృహీతం గృహీత్వా।

మం॥ మహాహవిర్ హోతా। సత్యహవిరధ్వర్యుః। అచ్యుతపా
అగ్నీత్। అచ్యుత మనా ఉపవక్తా। అనాధృష్యశ్చాప్రతిధృష్యశ్చ య
జ్ఞస్యాభిగరౌ। అయాస్య ఉద్గాతా। వాచస్పతే హృద్విధే నామన్। వి
ధేమ తే నామ। విధేస్త్వమస్మాకం నామ। వాచస్పతి స్సోమమపాత్।
మాదైవ్యస్తంతుశ్ఛేది మామనుష్యః। నమో దివే। నమః పృథివ్యై
స్వాహా॥ వాచస్పతయే బ్రహ్మణ ఇదం నమమ

[illegible]ప్రకారేణ సంధానితసకల [illegible]సర్వాంగార్థం సర్వప్రాయ
శ్చిత్తం [illegible] ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ ౨౦

[illegible]పతయే ఇదం నమమ। ఉత్తరపరిషేచనం కృత్వా ॥

([illegible] నష్టప్రోక్షణం కొందరు చరుస్థానక వర్గంబులను
[illegible] ప్రతిష్ఠాపనముతో కొందరు సమాప్తి చేయుచున్నారు.
అది [illegible]. అప్పు విడదినచో సరాదో విడదిన యగ్నిని
[illegible] చేయునదియొగనేమ కవబడను. పునస్సంధానము కా
[illegible] స్థాలీపాకము చేసుకొని పిమ్మట ప్రతిష్ఠాపనము
చేసుకొనవలెను.) అదెట్లనగా.

[illegible] = ప్రీత్యర్థం పునస్సంధానాం గత్వాగ్నిదాధ్యార్థం
[illegible] స్థాలీపాకం కరిష్యే। పత్న్యవహంతి చరుస్థ శ్రపయిత్వాభి
[illegible] దినమునందినం వోదాస్య। ప్రతిష్ఠితమభిఘార్య। అగ్నిరు
[illegible] దాన్యర్థభాగాంతే। దర్వ్యమువస్తీర్య। చరుమధ్యాద్విర
[illegible] అభిఘార్య। హావిః ప్రత్యభిఘారయతి।

[illegible] । అగ్నయే స్వాహా। అగ్నయ ఇదం నమమ ౧

[illegible] ముపస్తీర్య చరుమధ్యాద్విరవదా [illegible]భిఘార్యహవిః
ప్రతి[illegible] యతి।

[illegible] తం[illegible]మతే స్వాహా। అగ్నయే తంతుమత ఇదం। ౨

[illegible]స్తీర్య! ఉత్తరార్థాత్ కృత్స్నాత్ కృతేవదాయద్విరభిఘార్య
[illegible] ర్గభిఘారయతి।

మం॥ అగ్నయేస్విష్టకృతే స్వాహా। అగ్నయే స్విష్టకృత ఇదం న మ॥
ఇత్యన్నహోమం జయాది ప్రతిపద్యతే బర్హిష్మన్తం కృత్వా ...
అపోహ్య। అస్మిన్ పరికృతే కర్మణేత్యాది - అహాంగం అభివారణం॥

(తరువాత ఔపాసనము (వైశ్వదేవమును) చేసుకొనవలె.
ఔపాసన విషయమును స్థాలీపాక విషయమును ముందు ఆగ్నేయ స్థాలీ
పాకమందు విస్తరించు చున్నాను)

నూతన వస్త్రధారణము, పిమ్మట ఆశీర్వచనము, ఫల ప్ర
నములు, మంగళహారతి.

౧ ఆయూశ్చ
౨ భూర్భువస్సువర్మ
3 హావిర్హోతా
౪ మనోజ్యోతి
౫ ర్యదస్మిన్
౬ త్రయస్త్రింశ
౭ త్రంతుంతన్వ
౮ న్నుద్బుధ్యస్వ
౯ దుత్తమ

౧౦ ముద్వయ
౧౧ ముదుత్యం
౧౨ చిత్రందేవానా
౧౩ మగ్నేభ్యానశి
౧౪ న్నగ్నే అంగిరః
౧౫ పునరూర్జా
౧౬ సహరయ్యా
౧౭ భూర్భువస్సువ
౧౮ స్సప్తతే అగ్నే

ఇత్యష్ట

గర్భాధానము.

ఆచమ్య - ప్రాణానాయమ్య [illegible] శుభే శోభనే ముహూర్తే [illegible] శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం గర్భాధానాఖ్యం కర్మ కరిష్యే [illegible]

మం॥ యువంవస్త్రాణి పీవసావసాథేయువో రచ్ఛిద్రామంతవో హ సర్గాః॥ అవాతిరత మనృతాని విశ్వ ఋతేన మిత్రావరుణాసచేథే। సుమంగలీ రియంవధూరిమాగ్ంసమేత పశ్యత। సౌభాగ్యమస్యైదత్వా యాథాస్తం విపరేతన॥

ధృత్వా। ఆచమ్య। సభావందనం॥ [illegible]

(వధూవరు లిద్దరును నూతనవస్త్రములు కట్టుకొని ఆచమనము చేసి, సభావందనములు చేయవలెను. పిమ్మట బ్రహ్మగ్రంధి యీ క్రింది యనువాకమును చెప్పుచు వేయవలెను.)

మం॥ యోగక్షేమన్వస్త్రిష్టైస్య। యుక్తం క్రియాతా ఆశీః కామే యుజ్యతాతి। అశివస్సమృధ్యై। గ్రంధిం గ్రధ్నాతి। అశివ పవాస్యాం పరిగృహ్ణాతి। పుమాన్ వై గ్రంధిః। స్త్రీపత్నీ। తన్మిథునం। మిథునమే వాస్యతద్యజ్ఞేకరోతి ప్రజననాయ। ప్రజాయతే ప్రజయాపశుభిర్యజమానః॥ [illegible]

[illegible]

మం॥ కరోమి తే ప్రాజాపత్యమాగర్భో యోనిమేతు తే । అనూనః పూర్ణో జాయతామశ్లోణోఽపిశాచధీతః । పుమాగ్ంస్తే పుత్రో నారీ తం పుమాననుజాయతాం । తాని భద్రాణి బీజాన్యృషభా జనయంతునౌ । యాని భద్రాణి బీజాన్యృషభా జనయంతి నః । తైస్త్వం పుత్రం విందస్వ సా ప్రసూర్ధేనుకా భవ । కామస్సమృధ్యతాం మహ్యమపరాజిత మేవమే । యంకామం కామయే దేవ తంమే వాయో సమర్ధయ॥ 3

దక్షి[illegible]వరః॥ గర్భాధానముహూర్తస్సుముహూర్తోఽస్తు। యాః ఫలినీర్యా=సకలఫలావాప్తిరస్తు।

ఏవంగుణ విశేషణవిశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్గోత్రః=ప్రీత్యర్థం గర్భాధానాంగ భూతమాభ్యుదయికం కర్మకరిష్యే । శ్రీమహావిష్ణుస్వరూపాయ బ్రాహ్మణాయాభ్యుదయిక బ్రాహ్మణ భోజనప్రత్యామ్నాయ యథాశక్తి హిరణ్యంతుభ్యమహం సంప్రదదేనమమ॥

తదంగకర్మణః పుణ్యాహం వాచయిష్యే।

సోదకం కలశం తండుల తాంబూల యుక్త పాత్రేణాఽపిధాయాపఽధీషు ప్రతిష్ఠాప్య బ్రాహ్మణాన్ ప్రార్థయేత్॥

ఓం కర్మణః పుణ్యాహం భవంతో బ్రువంతు.

ఉదకముతోకూడిన కలశయందు బియ్యము తాంబూలములతోకూడిన పాత్రముకప్పి మామిడిచిగుళ్లమీద ఉంచి బ్రాహ్మణోత్తములను ప్రార్థించవలెను.

ఓసభ్యులారా మీరు పుణ్యాహ మంత్రముల జపుపండి. (౯)

ఓం పుణ్యాహం కర్మ
ణేఽస్తు॥
వదంతు॥

మం. యత్పుణ్యం=కురుతే

ఓం కర్మణేస్వస్తి భవంతో
బ్రువంతు॥
ఓగ్ స్వస్తి కర్మణేఽస్తు॥
వదంతు॥
మం. స్వస్తినఇంద్రో=దధాతు
ఓం కర్మణఋద్ధిం భవం
తో బ్రువంతు॥
ఓం కర్మఋధ్యతాం॥
వదంతు॥
మం॥ ఋధ్యాస్మహ
వ్యైః=ప్రతితిష్ఠతి॥
ఋద్ధింభవంతో బ్రువంతు।
ఋధ్యతాం వృద్ధిస్సమృద్ధిః।
ముఖసమం కలశముద్ధరేత్

నీవు చేసిన కర్మకు పుణ్యాహ మగు
గాక. (వి)
ఇట్లు మూడుసార్లు వచన ప్రతివచన
ములు జరుగవలెను.
ఈ మంత్రము పుణ్యాహవాచనము
న చెప్పబడినది.
ఈ కర్మణః పుణ్యాహమందు శాంతి
మంత్రమును మీరు చదవండి. (క)
ఈకర్మకు శాంతియగుగాక. (ప్ర)
ఇట్లు మూడుసార్లు
పుణ్యాహవాచనమందు చెప్పబడినది.
ఈకర్మకు వృద్ధిమంత్రమును తెమరు
చదవండి. (క)
కర్మ వృద్ధియగుగాక. (ప్ర)
ఇట్లు మూడుసార్లు.
ఈమంత్రము పుణ్యాహవాచనమున
చెప్పబడినది.
ఋద్ధివాక్యములను పలుకుదురుగాక
ఋద్ధివృద్ధులు సమృద్ధములగుగాక. (ప్ర)
మూతనుతీసి ముఖమువరకు ఆకలశ

నెత్తి ముందు వాక్యములను చెప్పుచు వ్రిగివాక్యాంతమందును మరియొక
కలశలో కొంచెము కొంచె ముదక ముంచుచుండవలెను.

ఓం కర్మణః పుణ్యాహసమృద్ధిరస్తు। వర్షశతవంపూర్ణమస్తు। గో
త్రాభివృద్ధిరస్తు। శాంతిః పుష్టిశ్చాస్తు శుభగం శుభమస్తు। పునరపిగో
బ్రాహ్మణేభ్యశ్శుభం భవతు। సర్వసంపదస్తు॥

యేనదేవాః=మార్జయంతాం కర్మణః పుణ్యాహవాచన మంత్రి జప దక్షిణాం మానసోత్సాహ పరిమితహిరణ్యం తుభ్యమహంసంప్రద దేనమమ। (శుభగ్ంశుభం)

ఆశీర్వచనము.

మం॥ యోనై తాం బ్రహ్మణో వేదఅమృతేనావృతాంపురీం। తస్మై బ్రహ్మచబ్రహ్మచ ఆయుఃకీర్తింప్రజాందదుః । భాగధేయన్వై వై సంప్రయచ్ఛతి । బ్రాహ్మణఅర్ షేయముద్ధరేత్ । బ్రాహ్మణో వై సర్వాదేవతాః । సర్వాభిరేవైనం దేవతాభిరుద్ధరతి । యావతీర్వైదేవతాస్తాస్సర్వావేదవిది బ్రాహ్మణేవసంతితస్మాద్బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యోదివేదివేనమస్కుర్యాన్నాశ్లీలంకీర్తయేదేతాఏవదేవతాఃప్రీణాతి ॥

సర్వాప్త్యాఅనంతరాయాయసర్వస్తోమాతిరాత్రఉత్తమ మహ ర్భవతిసర్వస్యాప్త్యైసర్వస్యజిత్యైసర్వమేవతేనాప్నోతిసర్వంజయతి ॥

శతంజీవశరదో వర్ధమాన ఇత్యపినిగమో భవతి శతమితి శతందీర్ఘమాయు ర్మరుతఏనావర్ధయంతి శతమేనమేవ శతాత్మానం భవతి శత మనంతం భవతి శతమైశ్వర్యం భవతి శతమితి శతందీర్ఘమాయుః ॥

సూర్యపూజ ... [illegible] గర్భ ఇష్యేటి

పుంసువనమ్.

(పురుష సంతతికొఱకుఁ జేయు కర్మ.)

గీ. పుంసువనమందుఁ గల్యంబు, పొత్తరంబు
రెండుకలిసిన కాయలే, యుండు మట్టి
కొనయు వస్త్రము పసపోఁత, కొఱకు ముందు
రహినిఁ గూర్పుము దేవప, తరిములతోడ.

ప్రాతరౌపాసనం కృత్వా, గణపతిపూజాం కృత్వా, పుణ్యాహం వాచయిత్వా ... ప్రతిసర్బంధం ప్రాతః ... ధర్మపత్న్యాః సకుటుంబస్య ఆయుష్య వృద్ధ్యర్థం ... ఉత్పత్స్యమాన గర్భస్య గార్భిక, బైజిక ... [illegible] పిండ పుంరూపతా సిద్ధి ... [illegible] ప్రత్యవాయ పరిహార ద్వారా ... పుంసువనాఖ్యం కర్మ ... [illegible] ... [illegible]

ప్రాగ్వేక =వీత్యర్థం పు
వనాం గర్భేన ఆనయోః
... రక్షాబంధనం కరి
ష్యే॥
రక్షాబంధన ప్రాణాం కృ
ష్యే॥ విశ్వేత్రాతే=బంధనే॥
మకేసే వస్త్రాః
హారాన్ సంగకేనరతు॥

పుంసువనమున కవయావము గనుక మూయిద్దఱకు రక్షానిమిత్తము రక్షాబంధనములను కట్టుచున్నాను.

రక్షాబంధనములను పూజచేసి ... మంత్రములతో ... పురోహితునిచే కట్టించుకొని రెండవ మంత్రము చెప్పి భార్య యెడమచేతికి దాను కట్టవలెను.

విశ్వేత్రాతే సవనము (పుంసవనము) ... [illegible]
... [illegible]

రక్షాబంధన ముహూర్త
స్సుముహూర్తోఽస్తు॥
భార్యువస్సు వరోం=ఇతి
రవర్వేం॥

రక్షాబంధనములు గరించిన వేళ శు
భదగుగాక. (వ్రి)
ఔపాసనాగ్నియందు 'భార్యువస్సు
వరోం' మొదలు దేవపాత్రిపాదన ద
అను చేయవలెను.

శ్లో. ఫలద్వయేన సంయు
తం వటాంకురం దృషత్సుతే।
సుపాయనాయ్య వస్త్రకం క్షి
పే త్సహైవ పుంసువే॥

జంటపండ్లతో కూడిన మఱ్ఱిచిగురు,
కల్వము, పొత్రము, వడపోతకు వస్త్రము
న్ను, పుంసువనమందు దేవపాత్రి పై
వృక్షప్రవాదములతో కూడ నొక్కమూల
గా నుంచవలెను.

అ(వచ్ఛిన్నాగ్రా)=అజ్య
భాగాంతే ధాతాదదాతున ఇ
త్యష్టాభిర్హుత్వా॥

పవిత్రము కట్టుట మొదలు హోమ
యస్వాహా వఱకు చేసి ధాతాదదాతు
మొదలుగాగల యెనిమిది హోమమ్ము
ను చేయవలెను. (పుంసువనసీమంత కా
లముల కివియే హోమములు గనుక
టిని ముందు చౌలమందు చెప్పెదను)

ఇధ్మవన్నుహానం జయాది
ప్రాయశ్చిత్తగ్ం హుత్వా। ద
ర్వ్యాపరిధీనక్త్ =అహాంభో అ
భిహారయ॥

ఆజ్యాస్విష్టకృత్తువఱకు జయాదులతో
హోమముచేసి, పిమ్మట నాగ్నేయస్థా
పాకములోవలెనే కొనవఱకు చేయవలెను

సూ. అనవస్నాతయా
సహభార్యా దృషత్పుత్రే ద్రు
నత్పుత్రేణ శ్మయిత్వా ప
[illegible]

అనంతరము రజస్వలకాని కన్యచే
కల్వమందు పొత్రముతో నాజంట
ష్టమాలికోనను నూరించి, నూతనవస్త్ర
ములో నడపోయించి,

అవనేణాగ్నిం ప్రాచీను
[illegible]ం నిహిత్య ఉత్త రేణాయ

అగ్నికి పడమట నాపత్నిని (గర్భి
ణిని) తూర్పుశిరస్సుగా మోము పై

బాహుం గృహీత్వా దక్షిణే నాసి కారంధ్రే దాపయేత్॥

దున్నట్లు పరుండజేసి, ఈక్రింది యజుస్సు చెప్పి, తన బొటనవ్రేలితో కుడిముక్కు రంధ్రములో గర్భమునకు దిగునట్లుగా [illegible] పిండవలెను. (ఆరసము ను ఆమె యుమియరాదు.)

మం॥ పుంసువనమసి । అభిష్ఠ్వాహం దశభిరభిమృశామి దశమాస్యాయ సూతవే । యథైవ సోమః పవతే యథా సముద్ర ఏజతి । ఏవం తే గర్భ ఏజతు సహ జరాయుణా నిష్క్రమ్య ॥౧॥ ప్రతిష్ఠత్వాయమి బ్రహ్మవర్చసి యశసి పీత్యన్నాద్యే । దశమాసాంఛ్ఛయానో ధాత్రా హితో ధాత్రా హితం । ఏతు గర్భో అక్షితో జీవో జీవంత్యాః । అయమసీర్యమయతి గర్భమాపో దేవీస్సరస్వతీః ॥౨॥ ఏతు గర్భో అక్షితో జీవో జీవంత్యాః । తిల దేవపద్య స్వనవాగ్ంస్తృ [illegible] సినోవలం । [illegible] పద్యన్వస్తమాగ్ంసేషున స్నావనువ [illegible] । [illegible] శేవలగ్ంశు సబరాయు [illegible] వే ॥౩॥ ([illegible]) (అశీర్వచనము, ఫలప్రదానములు, హారతి)

సూ. పుంసువనవ్యక్త [illegible] పుంసువనము సేయుటను గర్భవతియని గర్భ [illegible], [illegible] [illegible] పుష్పము కాగా పుష్యమీ నక్షత్రమున [illegible] మొదలని, సూర్యుగగాని, ఉత్తరముగ [illegible] [illegible] [illegible] బించిన జలపంపుగల ముక్కు [illegible] దేవలెను.

శ్లో॥ అన్వారభ్య వధూం పూర్వం హోమ స్సీమంతవ ద్భవేత్। ప్రవాహోపి చ సంస్రావోపి శేషఇతి సంస్మృతః ॥

సీమంతోన్నయనం కర్మయ స్మిన్నకదినే భవేత్। తత్రపుంసువనం చేత్తు పూర్వాపుంసువనక్రియా ॥

ద్వితీయేచ తృతీయేచ మాసిపుంసువనం భవేత్। వ్యక్తే గర్భే భవేత్కార్యం సీమంతేన సహాథవా ॥

వధువును సంబంధించిన కర్మగనుక దక్షిణ వధువుగా సీమంతములో వలెన హోమము చేయవలెను. కాని పరిధివ్యాహారము సంస్రావహోమము దీనిలో నధికములు.

పుంసువన సీమంతములు రెండు నొక్కనాడు చేయవలసివచ్చినపుడు ముందు పుంసువనము చేసి, పిమ్మట సీమంత మాచరించవలెను.

గర్భము స్థిరపడిన రెండు మూడు మాసములలో గాని సీమంత దివసమున గాని పుంసువనము చేయవలెను.

సమాప్తము.

సూ:- [illegible]

సీమంతోన్నయనమ్

(పాపిట నిగడువ్వుట)

గీ. ముందుఁ గూర్చుము సీమంత • మునకు బ్రహ్మ
మేఁడికాయలగుత్తియు • మూఁడుదర్భ
కట్ట లేదుముల్ దారము • కలికి మొలక
లేరుపడినట్టి యవలును • నెయిక మొలయు.

ప్రాతరౌపాసనం కృత్వా । గణపతిపూజాం కృత్వా । పుణ్యాహం వాచయిత్వా. ఆచమ్య. శ్రీ ప్రీత్యర్థం ధర్మపత్న్యాం ఉత్పత్స్య ... [illegible] వృద్ధ్యర్థం. మమ ధర్మపత్న్యాః గర్భాభివృద్ధి పరిపంథి పిశాచాది రక్షః ప్రియా అలక్ష్మీ భూత రాక్షసీ గణ దూర నిరసన ద్వారా సకల సౌభాగ్య నిదాన మహాలక్ష్మీ సమావేశన ద్వారా ప్రతిగర్భం గర్భ సముద్భవ ఏనో నిబర్హణ ద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమ పత్న్యాః సీమంతోన్నయనాఖ్యం కర్మ కరిష్యే - ఉత్తరతో వరః. ఆపవోః ... [illegible] ... కరిష్యే పునః ... [illegible] సీమంతోన్నయనాంగ ఆజ్య ... [illegible] ... భూర్భువస్సువరోం .... [illegible]

శ్లో॥ యవాన్విరూఢాన్ శలలీ సపుంజాన్ గ్లప్సోయ వాన్నామపిబంధనం చ । ఏతాని సీమంతవిధౌ ప్రయుంజ్యాత్ ... [illegible] మాను షాణి॥

మొలచిన యవధాన్యమును, ఏదు పందిముల్లును, 3 దర్భసున్నకట్టలను, మేడి కాయలగుత్తియు, యవలను దండ గ్రుచ్చుటకు దారమును సీమంతకర్మయందు దేవతాపాత్ర లైన స్రుక్స్రువాదులతో గూడ నాసాదన చేయవలెను. ఇవి మను ష్య పాత్రలు.

అచ్ఛిద్రా గాత్రాః = అత్యంతం [illegible] తున ఇత్యేషా [illegible] అభిప్రాయః॥

తతస్సుముహూర్తే

సూ॥ అవశేషాగ్నిం ప్రాచీ. ముపవేశ్య ప్రోక్ష్య శలలీ త్రిభిర్దర్భపుంజీలైః శలాటుగ్లప్సైనేతి ఊర్ధ్వం సీమంతమున్నయతి వ్యాహృతిభిరుత్తరాభ్యాం చ॥

పిమ్మట కుండమునకు పడమర అగ్నికి పడమట భార్యను ప్రాఙ్ముఖముగా కూర్చుండబెట్టి మూడు తెల్లమచ్చలుగల ముండ్లపంది ముల్లుతోను, 3 దర్భపుంజములతోను, ఉదుంబరము పిందెల గుత్తితోను, అనగా ఇవి యన్నియు కలిపి కట్టతో పాపిడిని పైకి తీయవలెను. ముందు వ్యాహృతులను, పై రెండు మంత్రములను చెప్పినతరువాత చేయవలె నను.

మం॥ భూః। భువః। సువః। రాకామహగం సుహవాగ్ం సుష్టుతీ హువే శృణోతు నస్సుభగా బోధతు త్మనా। సీవ్యత్వపస్సూచ్యాచ్ఛిద్యమానయా దదాతు వీరగ్ం శతదాయముక్థ్యం॥ యాస్తే రాకే సుమతయస్సుపేశసో యాభిర్దదాసి దాశుషే వసూని। తాభిర్నో అద్య సుమనా ఉపాగహి సహస్రపోషగ్ం సుభగే రరాణా॥

త్రేణీ వనాభిప్రదేశ మారభ్యోర్ధ్వం శిరః కేశమధ్యస్థ సీమంతరేఖాంత మున్నయ త్యుంజం ప్రతీచీనం నిరస్య పటపస్పృశేత్॥

పై చెప్పిన కట్టకొనతో నాభిప్రదేశము మొదలు పైకి పాపిడ్చి శిరస్సుమధ్యకు జుట్టు నడుమనున్న పాపిడిదాక తుడిచి ఆకట్టను పడమటకు పారవైచి ఉదకము ముట్టవలెను.

గాయతమితి వీణాగాథి
నౌ సంగాయేతాం | యో వా
వీరః పూర్వా సాల్వానాం |
బ్రాహ్మణానా మితరా॥

ముందు చెప్పబోవు మంత్రములను చదివి పాడుచు అవి వైణికులు గాపించవలెను. రెండు మంత్రములలో మొదటిది సాల్వదేశ మందున్న బ్రాహ్మణేతర వైశ్యుల చరిత్ర. రెండవది ఇతర దేశస్థులకు బ్రాహ్మణుల చరిత్రము.

మం॥ సోమ ఏవ నో రాజేత్యాహుర్బ్రాహ్మణీః ప్రజాః | వివృత్తచక్రా ఆసీనాస్తీరేణ గౌతమి తే॥ సోమ ఏవ నో రాజేత్యాహుర్బ్రాహ్మణీః ప్రజాః | వివృత్తచక్రా ఆసీనాస్తీరేణ గౌతమి తే॥ 2

సూ॥ నదీ నిర్దేశశ్చ యస్యాం వసంతి॥

ఏ నదీ తీరవాసులో ఆ నది నామమును కొసను చేర్చవలెను.

సూ॥ యవాన్ విరూఢానాబధ్యాంకురితాన్ సుప్రగ్రథితాన్ వధ్వాశ్శిరస్యాబధ్నాతి॥
(ఆశీర్వచనం)

మొలకలెత్తిన యవధాన్యమును దారమునకు దండగా గూర్చి వధువు కొప్పునకు కట్టవలెను.

వాచం యచ్ఛేత్యానక్షత్రేభ్యః। ఉదితేషు నక్షత్రేషు ప్రాచీ ముదీచీం వాదిశ ముపనిష్క్రమ్య వత్సమన్వారభ్య వ్యాహృతీశ్చ జపిత్వా వాచం విసృజేత్॥

దంపతులిద్దరు నక్షత్రదర్శన మగువరకు మౌనము బూని తరువాత తూర్పునకుగాని ఉత్తరమునకుగాని యిద్దరును నడిచి, ఆవు దూడను ముట్టుకొని 'ఓం భూః। భువః। సువః' అనువానిని జపించి, మౌనమును విడువవలెను.

— కారికలు —

సూ॥ సీమంతోన్నయనం ప్రథమే గర్భే చతుర్థే మాసి॥

సీమంతోన్నయన మను కర్మ తొలి చూలున నాలవనెలలో జరుగవలెను.

శ్లో॥ స్త్రీ యదాఽకృతసీమంతా ప్రసూయేత కథంచన। గృహీత పుత్రా విధివత్ పునస్సంస్కారమర్హతి॥

ఏకారణముననైనను సీమంతము గాకుండ ప్రసవించినచో శిశువును వడియందుంచుకొనియైనను సీమంతము జరుగవలసియుండును.

సమాప్తము.

అనుపనీతప్రాయశ్చిత్తమ్.

(పుట్టినదిమొదలు ఉపనయనమునకు జరుగవలసిన జాతకర్మాదులు యుక్తకాలమున జరుగనందులకు జేయుప్రాయశ్చిత్తము)

గీ॥ పసుపు గుంకుమ బెల్లంబు, పండ్లు దబ్బ
పక్కలాకులు నూతన, వస్త్రములును
బల్లెములు బియ్యంబు, పాత్రములును
దంచి బస్తిస్సు విధ్యముల్, వెదప నెయ్యి
పిదప మొదలింప సంకల్ప, సిద్ధి యగును.

అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు।

అదస్య యమ్మినో నామహాపాత్యాం=శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం మమ కుమారస్యాయుష్యాభి వృద్ధ్యర్థం జాతకర్మ నామకరణాన్న ప్రాశన చౌలోపనయనాఖ్యా కర్మణిస్సు వక్ష్యమాణ స్తదంగత్వేన తదాది మద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాంత్యర్థ మభ్యుదయార్థం చ మహాజనైస్సహ స్వస్తి

పుణ్యాహవాచనం కరిష్యే॥ తదంగ నిర్విఘ్నపరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే॥ గణపతిపూజాం కృత్వా । పుణ్యాహం వాచయిత్వా॥

ఏవం—శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మమ కుమారస్య జన్మాభ్యాసాజ్జన్మ ప్రభృతి ఏతద్బాల్యోపనయన పర్యంతం మధ్యే సంభావితానాం పాపానాం మాతృస్తన్యపాన తిరస్కారాది । పర్యుషితాన్నభోజన నోచ్ఛిష్టాన్నభోజన నష్టభోజన । కామచార కామవాదాఽభక్ష్యభక్షణాఽభోజ్యభోజనాఽలేహ్య లేహనాఽపేయపానాఽస్పృశ్య స్పర్శన । సజాతీయ విజాతీయ సహచర క్రీడా వల్లాపసంస్పర్శనాది । మూత్రపురీషోత్సర్జనాది తత్తత్కాలశౌచాభావ ప్రభృతీనాం ।

నా కుమారునియొక్క,— ప్రసవావేదన, జన్మము మొదలు ఈ బాల్యోపనయనము వరకు నా కుమారునకు సంభవించిన పాపములలో, ఆకాలము ముందు తల్లిపాలు త్రాగుట, నిలువ మూత్రము విడచుట, [illegible] అన్నము తినుట, ఎంగిలి [illegible] తినుట, మఱియొకరితో నేకపాత్రయందు భుజించుట, స్వేచ్ఛగా దిరుగుట, స్వేచ్ఛగా మాటాడుట, తినరానిది తినుట, కానికూడును దినుట, నాకరానిది నాకుట, త్రాగరానిది త్రాగుట, ముట్టరానిది ముట్టుట, తనజాతి ఇతరజాతి యను భేదము లేక వారితో గలసి తిరుగుట, ఆటలాడుట, పాటలు పాడుట, ముట్టుకొనుట మొదలగువాటికిన్ని, మూత్రపురీషములు విడుచునప్పు డాయాకాలములందు జేయదగిన స్నానప్రక్షాళనాదులు చేయనందులకున్ను,

ముఖ్యకాలాతీతాత్

స్వగృహోక్త జాతకర్మ నామకరణాఽన్నప్రాశనాది కర్మణాం తత్తత్కాలాతీతాత్ మోహోపన్నమజని తద్దోషపరిహారార్థం । మమ సావిత్రి ప్రధాన యోగ్యతా సిద్ధ్యర్థం

నా మతమందు జెప్పబడిన జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము మొదలగుకర్మలను ఆయాకాల మతిక్రమించుటవలన సంభవించినపాపము పోవుటకున్ను, నాకు సావిత్రి నుపదేశము నకు అర్హత సిద్ధించుటకున్ను,

మమకుమారస్య సావిత్రీప్రతి
గ్రహణయోగ్యతాసిద్ధ్యర్థంచ
యథాశక్తి సంభవత్ప్రతిని
ప్రాయశ్చిత్తం కరిష్యే॥

నా కుమారునకు సావిత్రి నుపదేశమున
కర్హత కలుగుటకున్ను,

నాశక్తికి శక్యమగునట్లు సద్బ్రాహ్మణుల
నిర్ణయింపఁబడిన ప్రాయశ్చిత్తమును చేయు
చున్నాను.

పరిషద్దక్షిణాం గృహీత్వా
ఆత్మప్రదక్షిణత్రయం కృత్వా

సభ కీయవలసిన దక్షిణను ఇచ్చి
మూఁడు ప్రదక్షిణములు చేయవలెను.

సమస్త సంపత్సమవాప్తి—ఇవస్వీ కృత్యై । మమకుమారస్య అ
న్మాభ్యాసాజ్జన్మ ప్రభృత్యే తత్క్షణపర్యంతం మాతృస్తన్యపానాదిభ్యస్స
ర్వేభ్యః పాపేభ్యో విముక్త్యర్థం యాదిత్యేషా సభాఽనుగృహ్ణాతు। మమ
కుమారస్యోపనయనాధికార సిద్ధి రస్త్వితి భవంతో బ్రువంతు॥ క॥ ఉప
నయనాధికార సిద్ధిరస్తు ॥ప్ర॥

ఏవం—ప్రీత్యర్థం మమకుమారస్య శరీరశుద్ధ్యర్థం స్వర్ణాజ్యధాన్య
కృచ్ఛ్రాణ్యాచరిష్యే॥ కృచ్ఛ్రత్రయం కృత్వా॥

పూర్వోక్త ఏవంగుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ మయాకృ
తేన కృచ్ఛ్ర స్వర్ణాజ్యధాన్యకృచ్ఛ్రైః ప్రత్యగాత్మా సర్వాత్మకః శ్రీమహావిష్ణు
స్సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు ॥ మమకుమారస్య శరీర శుద్ధిరస్త్వి
తి భవంతో బ్రువంతు॥ క॥ శరీరశుద్ధిరస్తు॥ప్ర॥

ఏవం—ప్రీత్యర్థం జాతకర్మ
నామకరణాన్న ప్రాశన చౌ
లాని తత్తత్కాల విహితాని
తేషాం తత్తత్కాలా తీతా
న్యాదోష స్సమజని తత్సర్వ
పరిహారార్థం॥

జాతకర్మ, నామకరణ, అన్నప్రా
శన, చౌలములను విధింపఁబడిన కాలము
మీఱి చేయుటవలన వచ్చిన దోషము పో
వుటకును,

[illegible]

[illegible]

[illegible] । అగ్నయ ఇదం న మమ

[illegible] । అగ్నయ ఇదం న మమ

[illegible]

[illegible] ఇదం న మమ

[illegible]

[illegible]

తైఃకర్మభిర్మమకుమారస్యకృతస్సాత్సంస్కారం ? సమస్తకమాచార్యత్వ యోగ్యతా సిద్ధ్యర్థంచ పాహిత్రయోదశ హోమం కరిష్యే॥

ఆకర్మలచే నాకుమారునియందు సంస్కారము నిలుచుటకును, నాచార్యుడగు యోగ్యతసిద్ధించుటకును 'పాహిత్రి' యోదశ హోమమును చేయుచున్నాను.

స్థండిలోల్లేఖనాది చతుష్పాత్రప్రయోగం కుర్యాత్॥

స్థండిలోల్లేఖనము మొదలు చతుష్పాత్రప్రయోగము చేయవలెను.

పూర్వవత్పరిషేచనం కృత్వా॥ చతుర్గృహీతం గృహీత్వా॥

మం॥ పునరూర్జానివర్తస్వ పునరగ్న ఇషాయుషా।

పునర్నః పాహివిశ్వతస్స్వాహా। అగ్నయ ఇదం నమమ॥ 1

సహరయ్యానివర్తస్వాగ్నే పిన్వస్వధారయా। విశ్వప్స్నియా వి

శ్వతస్పరిస్వాహా। అగ్నయ ఇదం నమమ॥ 2

భూరగ్నయేచ పృథివ్యైచ మహతేచ స్వాహా।

అగ్నయే పృథివ్యై మహత ఇదం నమమ॥

భువోవాయవేచాంతరిక్షాయచ మహతేచ స్వాహా॥

వాయవేంతరిక్షాయ మహత ఇదం నమమ॥

సువరాదిత్యాయచ దివేచ మహతేచ స్వాహా॥

ఆదిత్యాయ దివేమహత ఇదం నమమ॥

భూర్భువస్సువశ్చంద్రమసేచనక్షత్రేభ్యశ్చదిగ్భ్యశ్చమహతేచస్వాహా

చంద్రమసే నక్షత్రేభ్యో దిగ్భ్యో మహత ఇదం నమమ॥

పాహినో అగ్నఏనసే స్వాహా॥ అగ్నఏనస ఇదం నమమ॥ ౭

పాహినో విశ్వవేదసే స్వాహా॥ విశ్వవేదస ఇదం నమమ॥ ౮

యజ్ఞం పాహి విభావసో స్వాహా॥ విభావసవ ఇదం నమమ॥ ౯

సర్వం పాహి శతక్రతో స్వాహా॥ శతక్రతవ ఇదం నమమ॥ ౧౦

పాహినో అగ్నఏకయా। పాహ్యుత ద్వితీయయా। పాహ్యూర్జం

తృతీయయా। పాహిగీర్భిశ్చత సృభిర్వసో స్వాహా॥ వసవ ఇదం నమమ॥

పునరూర్జా=నివర్తస్వ స్వాహా॥ అగ్నయ ఇదం నమమ॥ ౧౨

సహరయ్యా=నివర్తస్వాగ్నే పిన్వస్వ విశ్వతస్పరి స్వాహా॥ అగ్నయ ఇదం నమమ॥ ౧౩

నానాప్రకారేణ=సర్వప్రాయశ్చిత్తం కరిష్యే। ఓం భూర్భువస్సు

స్వాహా॥ ప్రజాపతయ ఇదం నమమ॥ ఉత్తరపరిషేచనం కృత్వా॥

అనేనపాహి త్రయోదశహోమేన భగవాన్సర్వాత్మకః శ్రీయజ్ఞే శ్వరస్సుప్రీణాతు। యజ్ఞేశ్వరార్పణమస్తు। స్వస్తి। శ్రిద్ధాం=అహంభో అభివాదయే॥

[చిట్ట] పునరూర్జా, సహరయ్యా, భూరగ్నయే, భువో వాయవే, సువరాదిత్యాయ, భూర్భువస్సువః, పాహినో అగ్నే, పాహినో విశ్వవేదసే, యజ్ఞం పాహి, సర్వం పాహి, పాహినో అగ్నఏకయా, పునరూర్జా, సహరయ్యేతి త్రయోదశ॥

సమాప్తము.

నో:- పునరూర్జా సహరయ్యాంతో మధ్యే పాహినో అంటుకు మంత్రాలు [illegible] చేసి [illegible] సమాచారే

జాతకర్మ

(పుట్టిన వెంటనే చేయు సంస్కారము)

గీ॥ జాతకర్మకు మధుఘృత • స్వర్ణములను
దధియుఁ దవుడును నావాలుఁ • దగ నమర్చి
నామకరణంబునకుఁ దగు • నవ్యధేను
దుగ్ధములు సిద్ధముగఁ జేయు • దురు మనీషి।

శివాయస్వాహా-శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ... కుమారస్య జాతకర్మ కరిష్యే। జాతం వాత్సప్రేణాఽభిమృశ్య॥

నక్షత్ర జాతస్య కుమారస్య ... పరిహారార్థం జాతకర్మ ... కరిష్యే (జా) జాత వాత్స... ప్రేణ

ఓం

మం॥ దివస్పరి ప్రథమంజజ్ఞే అగ్నిరస్మద్ద్వితీయం పరిజాతవేదాః।
తృతీయమప్సునృమణా అజస్రమింధానఏనం జరతేస్వాధీః। విద్మాతే
అగ్నేత్రేధా త్రయాణి విద్మాతే ధమవిభృతంపురుత్రా। విద్మాతే నా
మపరమం గుహాయద్విద్మాతముత్సం యతఆజగంథ। సముద్రేత్వాన్స్ప
మణా అప్స్వంతర్నృచక్షా ఈధేదివో అగ్నఊధన్। తృతీయేత్వా ॥౧॥

రజసితస్థివాగ్ంసమపాముపస్థే మహిషా అవర్ధన్ । అక్రందద
గ్నిస్తనయన్నివద్యౌః క్షామా రేరిహద్వీరుధస్సమంజన్ । సద్యోజజ్ఞా
నో విహీమిద్ధో అఖ్యదా రోదసీ భానునా భాత్యంతః । ఉశిక్పావకో అరతి
స్సుమేధా మర్తేష్వగ్నిరమృతో నిధాయి । ఇయర్తి ధూమమరుషం భరిభ్ర
దుచ్ఛుక్రేణ శోచిషా ద్యామినక్షత్ । విశ్వస్య కేతుర్భువనస్య గర్భ ఆ॥౨॥
రోదసీ అపృణాజ్జాయమానః । వీడుం చిదద్రిమభినత్పరాయం జనాయ
దగ్నిమయజంత పంచ । శ్రీణాముదారో ధరుణో రయీణాం మనీషాణాం
ప్రార్పణస్సోమగోపాః । వసోస్సూనుస్సహసో అప్సురాజా విభాత్యగ్రఉ
షసామిధానః । యస్తే అద్య కృణవద్భద్రశోచేఽపూపం దేవఘృతవంత
మగ్నే । ప్రతన్నయ ప్రతరాం వస్యో అచ్ఛాభిద్యుమ్నం దేవభక్తం య
విష్ఠ । ఆ॥౩॥ తంభజ సౌశ్రవసేష్వగ్న ఉక్థఉక్థ ఆభజ శస్యమానే । ప్రి
యస్సూర్యే ప్రియో అగ్నా భవాత్యుజ్జాతేనభినదదుజ్జనిత్వైః । త్వామ
గ్నే యజమానా అనుద్యూన్ విశ్వావసూని దధిరే వార్యాణి । త్వయాస
హద్రవిణమిచ్ఛమానా వ్రజం గోమంతముశిజో వివవ్రుః । దృశానో రు
క్మ ఉర్వ్యా వ్యద్యౌద్దుర్మర్షమాయుశ్శ్రియే రుచానః । అగ్నిరమృతో అభ
వద్వయోభిర్యదేనం ద్యౌరజనయత్సురేతాః॥౪॥ (అంతేనకృదభిమృశతి)

సూ॥ ఉత్తరేణ యజుషోపస్థ ఆనాయు॥

(ఈక్రిందిమంత్రము చెప్పి తనయొడిలో శిశువు నుంచుకొనవలెను)

మం॥ అస్మిన్నహగ్ం సహస్రం పుష్యాస్మేధమానాస్స్వేవశే॥

సూ॥ ఉత్తరాభ్యా మభిమంత్రిణం॥

(ఈక్రింది రెండుమంత్రములు చెప్పి శిశుశిరస్సున నభిమంత్రణము చేయవలెను.)

మం॥ అంగాదంగాత్సంభవసి హృదయాదధి జాయసే । ఆత్మావై పుత్రనామాసి సజీవశరదశ్శతం॥౧॥ అశ్మాభవ పరశుర్భవ హిరణ్యమస్త్రుతం భవ । పశూనాంత్వా హింకారేణాభి జిఘ్రామితాహిణ॥౨॥

సూ॥ తాభ్యామేవ మూర్ధన్యవఘ్రాణం॥ తాభ్యామేవ దక్షిణే కర్ణే జాపః॥

(పై రెండుమంత్రముల జెప్పి శిరస్సును మూర్కొనవలెను. ఆ మంత్రములనే కుడిచెవిలో జపించవలెను.)

సూ॥ మధుఘృతమితిసగ్ం సృజ్య తస్మిన్ దర్భేణహిరణ్యం నిష్ట ర్క్యం బధ్వాఽవదాయోత్తరైర్మంత్రైః కుమారం ప్రాశయిత్వా॥

(తేనెను, నేతిని గలిపి, దానిని బంగారమున్నచేత (వేలుముడివేసి పట్టుకొనబడినబంగారముతో దీసికొని పై మంత్రముల జెప్పి, పిల్లవానిని ప్రాశన చేయించవలెను.)

మం॥ మేధాంతే దేవస్సవితా మేధాం దేవీ సరస్వతీ । మేధాంతే అశ్వినౌ దేవావాధత్తాం పుష్కరస్రజా॥ త్వయిమేధాం త్వయిప్రజాం

త్వయ్యగ్నిస్తేజో దధాతు॥ త్వయి మేధాం త్వయి ప్రజాం త్వయీంద్ర
ఇంద్రియం దధాతు॥ త్వయి మేధాం త్వయి ప్రజాం త్వయి సూర్యో భ్రా
జో దధాతు॥

సూ॥ ప్రాశనం చతుర్ణాం మంత్రేణ సకృదేవ॥
(ఈ మంత్రములు చెప్పిన తరువాత ప్రాశన ఒక్కమారే చేయించవలెను)

సూ॥ ఉత్తరాభిః పంచభిస్స్నపయిత్వా॥
(క్రిందిదైదు మంత్రములు చెప్పి స్నానము చేయించవలెను—అనగా
మార్జనము.)

మం॥ క్షేత్రియై త్వా నిరృత్యై త్వా ద్రుహో ముంచామి వరుణ
స్య పాశాత్। అనాగసం బ్రహ్మణే త్వా కరోమి శివే తే ద్యావాపృథివీ
ఉభే ఇమే॥ శం తే అగ్నిస్సహాద్భిరస్తు శం ద్యావాపృథివీ సహౌషధీభిః।
శమంతరిక్షగ్ం సహ వాతేన తే శం తే చతస్రః ప్రదిశో భవంతు॥ యా దైవీశ్చ
తస్రః ప్రదిశో వాతపత్నీరభి సూర్యో విచష్టే। తాసాం త్వా జరస ఆ దధామి
ప్ర యక్ష్మ ఏతు నిరృతిం పరాచైః (పః)॥ అమోచి యక్ష్మాద్దురితాదవ
ర్త్యై ద్రుహః పాశాన్నిరృత్యై చోదమోచి। అహా అవర్తిమవిదత్స్యోన
మప్యభూద్భద్రే సుకృతస్య లోకే॥ సూర్యమృతం తమసో గ్రాహ్యా యద్దే
వా అముంచన్నసృజన్వ్యేనసః। ఏవమహమిమం క్షేత్రియాజ్జామి శగ్ం

ప్రస్తుతిత్యోముందామిపతుంగస్య వాళిజ్ ॥ స్నానం వందానాయాం సే వశ్య దేవ॥ (మంత్రము లయినపిమ్మట స్నానము చేయించవలెను.)

సూ॥ దధి ఘృతమిశ్రగ్ం పృషాతగ్ం స్వర్ణముదాద్యం వ్యాహృతిభి రోంకారచతుర్థాభిః కుమారం ప్రాశయిత్వా॥

(పెరుగు, నెయ్యి కంచుపాత్రలో కలిపి ఓంకారము నాలుగవది గాగల వ్యాహృతుల చెప్పి బంగారుతో కుమారుని నోట్లోనూరు ప్రాశన చేయించవలెను.)

మం॥ భూస్స్వాహా॥ భువస్స్వాహా॥ సువస్స్వాహా॥ ఓగ్ స్వాహా॥

సూ॥ అద్భిశ్శేషగ్ంసగ్ంసృజ్య గోష్ఠేనినయేత్ అన్యేనినయేత్॥

(మిగిలిన దానిని నీళ్లతో కలిపి గోశాలలో నుంచవలెను. మరియొక చోనుంచవలెను.)

సూ॥ ఉత్తర యా మాతురుపస్థ ఆధాయ॥

(ముందు మంత్రముచెప్పి తల్లియొక్క ఒడిలో నుంచవలెను.)

మం॥ మాతే కుమారగ్ం రక్షో వధీన్మా ధేను రత్యాసారిణీ ప్రియాధనస్యభూయా ఏధమానా స్స్వేగృహే॥

సూ॥ ఉత్తరయా దక్షిణగ్గ్ స్తనం ప్రతిధాప్య॥

(ముందు మంత్రముచెప్పి కుడిచేన్ను కుడుపవలెను.)

మం॥ అయం కుమారో జరాం ధయతుదీర్ఘమాయుః । యస్మై త్వగ్గ్ స్తనప్రప్యా యాయుర్వర్చో యశో బలం ॥

సూ॥ ఉత్తరాభ్యాం పృథివీ మభిమృశేత్॥

(ముందు రెండు మంత్రములు చెప్పి భూమిని ముట్టుకొనవలెను.)

మం॥ యద్భూమే ర్హృదయం దివిచంద్రమసి శ్రితం। తదుర్వి పశ్యం మాహం పౌత్రమఘగ్ం రుదం। యత్తేసుశీ మేహృదయం వేదాహం తత్ప్రజానతా। వేదామతేన్య తే వయం మాహం పౌత్రమఘగ్ం రుదం॥

సూ॥ ఉత్తరేణ యజుషా సంవిష్టః॥
(అముట్టుకొనినచోట తల్లిచే శిశువును పరుండబెట్టించవలెను.)

మం॥ నామయతి నరుదతి యత్రవయం వదామసి యత్రచాభి మృశామసి॥

సూ॥ ఉత్తరేణ యజుషా శిరస్త ఉదకుంభం నిధాయ॥
(ముందు యజుస్సుచెప్పి శిశువుయొక్క శిరస్సునకు సమీపమున ఉదకుంభ ముంచవలెను.)

మం॥ ఆపస్సుప్తేషు జాగ్రత రక్షాగ్ంసి నిరితో నుదధ్వం॥
సూ॥ సర్షపాన్ ఫలీకరణమిశ్రాన్ అంజలినోత్తరైస్త్రిస్త్రిః ప్రతి స్వాహాకారగ్ం హుత్వా॥
(తవుడుతోగూడిన యావాలను దోసిట బట్టుకొని క్రిందిమంత్రముల జెప్పుచు ప్రతిమంత్రమునకు మూడేసి స్వాహాకారములతో హోమము చేయవలెను.)

ఏవం=ప్రీత్యర్థం అనయో ర్బాలమాతృకయోః చండాలాది పిశాచేభ్యో రక్షణార్థం ఫలీకరణహోమం కరిష్యే॥

సూ॥ శ్రోత్రియాగారాదగ్ని మాహృత్యాఽగ్ని ముపసమాధాయాఽలంకృత్య॥

(ఇట్లు సంకల్పించి, శ్రోత్రియాగృహమునుండి యగ్నిని తెచ్చి సమి ధలచే మండజేసి యలంకరించి పిమ్మట హోమము చేయవలెను.)

మం॥ అయంకలిం పతయం తగ్గ్ శ్వాన మివోద్వృద్ధం । అజాం వాసితామివ మరుతః పర్యాధ్వగ్గ్ స్వాహా॥ మరుద్భ్య ఇదం నమమ ॥౧॥

స్వాహా॥ మరుద్భ్య ఇదం నమమ॥ స్వాహా। మరుద్భ్య ఇదంనమమ॥
(ఏవగ్ం సర్వత్ర.)

శండే రథశ్శండి కేరఉలూఖలః । చ్యవనో నశ్యతాది తస్స్వాహా॥ మరుద్భ్య ఇదం నమమ॥ * ౨

కేశినీశ్వలోమినీః ఖజాపోజోపకాశినీః । అపేతనశ్యతాది తస్స్వాహా॥ మరుద్భ్య ఇదం నమమ॥ 3

మిశ్రవాసః కౌబేరకారక్షోరాజేన ప్రేషితాః । గ్రామగ్ం సజా, నయోగచ్ఛం తీచ్ఛంతో పరిదా కృతాన స్వాహా॥ మరుద్భ్యఇదంనమమ॥

ఏతాన్ఘ్నతైతాన్గృహ్ణీతేత్యయం బ్రహ్మణస్పుత్రః । తానగ్నిః పర్యసరత్తా నింద్రస్తాన్ బృహస్పతిః । తానహం వేదబ్రాహ్మణః ప్రమృశతః కూటదంతాన వికేశాన్ లంబనస్తనాన్స్వాహా॥ మరుద్భ్య ఇ॥

నక్తం చారిణ ఉరస్పేశాన్ శూల హస్తాన్కపాలపాన । పూర్వ ఏషాం పితేత్యుచ్చైశ్శ్రావ్యకర్ణకః । మాతాజఘన్యా సర్పతిగ్రామే విధు

రమిచ్ఛంతిస్వాహా ॥ మరుద్భ్య ఇదం నమమ॥

విశేధచారిణీస్వసానంధినాప్రేషు తేకులం। యావ్నపంతం జానయతి యస్యైవిజాతాయాం మనః। తాసాంత్వం కృష్ణవర్త్మనే క్లోమానగ్ం హ్యదయం యకృత్। అగ్నే అక్షీణి నిర్దహస్వాహా ॥ మరుద్భ్య ఇదం నమమ॥ స్వాహా। మరుద్భ్య ఇదం నమమ॥ స్వాహా। మరుద్భ్య ఇదం నమమ॥

సూ॥ సగ్ం శాస్తి॥

(సూతికా గృహపాలురకీ విధముగా నాజ్ఞాపించవలెను.)

సూ॥ ప్రవిష్టే ప్రవిష్ట ఏవం తూష్ణీ మగ్నావావపతేతి॥

('మీరు యీ పదిరోజులున్ను ఉదయమున సాయమునను నిట్లు ఈ యగ్నియందు హోమము చేయుచుండుడు')

— కారికలు —

శ్లో॥ పుత్రేజాతేపితు స్నానం సచేలంతు విధీయతే। యావన్నఛిద్యతే నాళం తావన్నాప్నోతిసూతకం। ఛిన్నేనాళేతతః పశ్చాత్సూతకం తు విధీయతే॥

(పుత్రిజననము కాగానే తండ్రి కట్టుబట్టలతో స్నానము చేయవలెను. బొడ్డు కోసినగాని పురుషు (సూతకము) అంటదు. బొడ్డు కోయ్యగానే ఆశౌచము చెప్పబడినది (నము జాతకర్మ వెంటనే చేయవలెననుట.)

శ్లో॥ ఏకాదశే ప్రతిష్ఠాప్య జాతకాగ్నిం యథావిధి। పాత్రాసాదనం నాగూర్వపశ్చాజ్జాతాభిమర్శనం॥

(పదునొకండవరోజున జాతకాగ్నిని విధిప్రకారము ప్రతిష్ఠించుకొని, ప్రాణాయామమునుచేసి సంకల్పించి, తరువాత "జాతం వాత్సప్రేణాభిమృశేత్" అను తంత్రమును పఠించవచ్చును.)

సూ॥ నక్షత్రనామ చ నిర్దిశతి తద్రహస్యం భవతి॥

(నక్షత్రనామమును నిర్దేశించుచున్నాము. అది గుప్తము)

శ్లో॥ రోరేమమృజ్యే చిషువృద్ధిరాదౌ పాత్స్వచవాంఽత్యత్రిశ్రవశాశ్వయుక్షు।
శేషేషునాఽఽద్యోః శవరస్వరోంత్యస్వాన్వపోస్వరదీర్ఘస్సవిసర్గఇష్టః॥

(రోహిణి, రేవతి, మఘ, మృగశిర, జ్యేష్ఠ, చిత్రలకు=రౌహిణః, రైవతః, మాఘః, మార్గశీర్షః, జ్యైష్ఠః, చైత్రః, యనియు—పూర్వాభాద్రోత్తరాభాద్రలకు=పూర్వప్రోష్ఠపాదః, ఉత్తరప్రోష్ఠపాదః యనియు భరణి, శ్రవణము, శతభిషము, అశ్వినులకు = అపభరణః, ఆపభరణః, శ్రవణః, శ్రావణః, శతభిషక్, శాతభిషజః, అశ్వయుక్, ఆశ్వయుజః, అనియు రెండేసిరూపములు.

మిగిలినవి=కృత్తికః, తిష్యః (పుష్యమిః), ఆశ్రేషః, పూర్వఫల్గునః, ఉత్తరఫల్గునః, హస్తః, విశాఖః, అనూరాధః, పూర్వాషాఢః, ఉత్తరాషాఢః, శ్రవిష్ఠః (ధనిష్ఠ) యనియు,

ఆర్ద్రా మూలలకు=ఆర్ద్రకః, మూలకః యనియు—స్వాతి, పునర్వసులకు=స్వాతిః, పునర్వసుః, అనియు రూపములు.)

సర్వేషాం నక్షత్ర నామ్నాం ప్రథమాయా నిర్దేశః

(సమస్త నక్షత్ర నామములకు ప్రథమావిభక్తి చూపబడినది.)

సూక్తవాకే జాతకర్మణి పునః సంబుధ్యా । దశమీ కృతంచ।
(జాతకర్మ నామకరణములలోని సూక్తవాకములకుమార్చి)ము సంబో ధనచేతనే యుపయోగము.)

మం॥ సూక్తవాకాన్న ప్రాశనాభివాదనాదిషు నిత్యం రహస్య మేవ భవతి॥

(సూక్తవాకముల యందును, అన్నప్రాశనాదుల యందును కర్మాంగమైన నమస్కారమందును తన నామమును, గుప్తముగానే యుంచదగినది.

చిట్టి॥ అయంకలిం, కండేరథ, అయశ్శుందః, కేశినీ, ఋక్షవాసన, పశాన్ ఘ్నుతై తాన్, నక్తంచారిణో, నిశీథచారిణీత్యష్టౌ॥

సమాప్తము.

నామకరణమ్
(పేరుబెట్టుట)

ఈవిపద్యము జాతకర్మయందు వేయబడినది.

గణపతిపూజాం కృత్వా। పుణ్యాహం వాచయిత్వా॥ నూతన వస్త్రాణిధృత్వా। ఆచమ్య। సభార్యైనమః॥

ఆచమ్య-పరమేశ్వరప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం రేవతీనక్షత్రజాతస్యకుమారస్యసద్వ్యవహారార్థం నామధాన్యా వహే॥ ఇతిమాతాపితరౌ సంకల్ప్య॥(ఉత్తరోవరః)

నా ధర్మపత్నియందు రేవతీనక్షత్రమందుబుట్టినకుమారునకు మంచివాడుక నిమిత్తము నామకరణము చేయుచున్నామనియజమానిసాక్షతోదకమును భార్య చేతియందు విడువవలెను.

తండులపూర్ణపాత్రే మాసనామ నక్షత్రనామ వ్యావహారికనామానిచ లిఖిత్వా॥

ఇట్లు తల్లిదండ్రులు సంకల్పించి తండ్రి దక్షిణహస్తముచేసి విశాలమైన పళ్లెరమునిండా బియ్యముపోసి ఉదిలోదప్పై నిడుకొని సువర్ణముతో దక్షిణమునుండి ఉత్తరమునకు రెండుగీతలు గీయవలెను. మొదటిగడిలో పుట్టినమాసముపేరు రెండవగడిలో నక్షత్రముపేరు మూడవగడిలో శిశువునకు తా నుంచదలచినపేరును

శ్రీకృష్ణోసి శ్రీ। శ్రీ రేవతోసి శ్రీ। శ్రీ శ్రీనివాసోసి శ్రీ॥

ఈప్రకారము ఆద్యంతములయందు శ్రీకార ముందులాగున వ్రాయవలెను.

శ్రీకృష్ణమావాహయామి= పూజయామి। రాహిణ మావాహయామి= పూజయామి। శ్రీనివాస మావాహయామి=పూజయామి॥

ఇట్లు తూర్పునుండి పడమటకు మూడిటిపైనను తమలపాకుల యందు నక్రమముగా నావాహనచేసి షోడశోపచార పూజలను చేసి పాలు నివేదన చేయవలెను.

మాసనామ్నా శ్రీకృష్ణ నామధృత్వా దీర్ఘాయుష్మాన్భవ। శతాయుష్మాన్భవ। వర్ధస్వ॥

మాసనామమును పూజించిన యక్షతలను తల్లిదండ్రులు తీసుకొని 'దీర్ఘాయుష్మాన్భవ' యని తండ్రియు రెండవది తల్లియు అని శిశువుయొక్క శిరస్సున వేయునది. మూడవది పురోహితుని వాక్యము:

ఈలాగుననే రైవతనామ ధృత్వా శ్రీనివాసనామ ధృత్వా యని వరుసగా నాశీర్వదించునది.

*

*

ఇతి మాతాపితరౌ తత్ దుపర్యక్షతాన్ శిశోశ్శిరసి నిక్షిప్య॥

ప్రవాసాదేత్య। నామకరణ ముహూర్త స్సు ముహూర్తోఽస్తు॥ పుత్రస్యోత్తరాభ్యా మభి మంత్రిణం॥	దక్షిణమునకు వచ్చి కూర్చుండ వలెను. కుమారుని క్రింది రెండుమంత్రముల జెప్పి యభిమంత్రణము చేయవలెను.

మం॥ అంగాదంగాత్సంభవసిహృదయా దధిజాయసే। వేదోవై పుత్రినామాసి నజీవశరదశ్శతం॥ ౧॥ అశ్మాభవ పరశుర్భవ హిరణ్య మస్తృతం భవ। పశూనాం త్వాహిం కారేణాభి జఘ్రామి శ్రీని వాస శర్మన్॥ ౨॥

సూ॥ తథైతాభ్యామేవ మూర్ధన్య వఘ్రాణం॥

(పై మంత్రములనే చెప్పి శిరస్సు మూర్కొనవలెను.)

మం॥ అంగాదంగాత్సంభవసి—శ్రీనివాసశర్మన్॥

దక్షిణేకర్ణ ఉత్తరాన్ మంత్రాన్ జపేత్॥	కుడిచెవిలో క్రిందిమంత్రములను జపించవలెను.

మం॥ అగ్నిరాయుష్మాన్త్సవనస్పతిభిరా యుష్మాన్తేన త్వాయుషా యుష్మంతం కరోమి॥ సోమఆయుష్మాన్త్సఓషధీభిరాయుష్మాన్తేనత్వాయు షా యుష్మంతం కరోమి॥ యజ్ఞ ఆయుష్మాన్త్సదక్షిణాభిరాయుష్మాన్తేన త్వాయుషా యుష్మంతం కరోమి॥ బ్రహ్మయుష్మత్ బ్రాహ్మణైరా యుష్మత్తేనత్వాయుషా యుష్మంతం కరోమి॥ దేవాఆయుష్మంతస్తేమృతే నాయుష్మంతస్తేనత్వాయుషా యుష్మంతం కరోమి॥

(క్రిందిమంత్రమును చెప్పుచు ఆ నివేదన చేసినపాలను సువర్ణము
తో శిశువును పానము చేయించు టాచారముగా నున్నది.)

మం॥ ఘృతం నిష్పిబత్యాయుర్వై ఘృతమమృతగ్ం హిరణ్యమ
మృతాదేవాయుర్నిష్పిబతి॥ శతమానం భవతి శతాయుః పురుషశ్శతేంద్రి
యఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి॥

అభ్యుదయకం కృత్వా॥ తదంగకర్మణః పుణ్యాహం వాచయిష్యే॥
పాదకంకలశం = బ్రాహ్మణాన్ ప్రార్థయేత్ ఓం కర్మణః పుణ్యాహం=
పుణ్యాహమేవకుర్వతే॥ ఓం కర్మణే శ్రీనివాసశర్మణే స్వస్తి భవంతో బ్రువం
తు ఓగ్ స్వస్తి శ్రీనివాసశర్మణేఽస్తు॥ ఏవంత్రిః॥ స్వస్తినఇంద్రో= శుభస్య
స్వహాంసంపదదే నమము । శుభగ్ంశుభం । ఆశీర్వచనం॥

శ్రియాస్తు॥

(శ్రీ శిశువునకు నామకరణము చేయు టెట్లనగా.)

శ్రీ వాగ్దేవీ నామ్న్యసి శ్రీ । శ్రీ రోహిణీ నామ్న్యసి శ్రీ।
శ్రీ భారతీ నామ్న్యసి శ్రీ । మాస నామ్నా శ్రీ వాగ్దేవీ నామధృత్వా
దీర్ఘాయుష్మతీ భవ శతా యుష్మతీ భవ వర్ధస్వ । నక్షత్ర నామ్నా రో
హిణీ నామధృత్వా దీర్ఘాయుష్మతీ భవ శతాయుష్మతీ భవ వర్ధస్వ ।
వ్యావహారిక నామ్నా భారతీ నామధృత్వా దీర్ఘాయుష్మతీ భవ శతా
యుష్మతీ భవ వర్ధస్వ॥

మం॥ సర్వస్మాదాత్మ నస్సంభూతాసి సా జీవశరదశ్శతం॥

సూ॥ ఇమాంతి మభిమంత్ర్య॥

(ఈమంత్రముచే శిశువు నభిమంత్రణము చేయవలెను.)

శ్లో॥ కృష్ణో నంతోచ్యుత
శ్చక్రీ వైకుంఠోథ జనార్దనః।
ఉపేంద్రో యజ్ఞపురుషో వా
సుదేవస్తథా హరిః। యోగీ
శః పుండరీకాక్షో మానవా
మాన్యను క్రమాత్। (చై
త్రాది ఫాల్గునాంతం క్రమేణ
విజ్ఞేయం)

స్త్రీయాస్తు

శ్లో॥ మార్గశీర్షే చవాగ్దేవీ
పుష్యే పద్మావతీ తథా। శ్రీ
దేవీ చాపిసావిత్రీ భూమిః క
ల్యాణికీ తథా॥ సత్యభామా
పుణ్యవతీ రూపవ తీందుమ
త్యపి చంద్రావతీ చ లక్ష్మీ
శ్చ స్త్రీ నామకరణేషుచ॥

—· కారికలు ·—

శ్లో॥ నామాది నాందీకర
ణం పుణ్యాహంద్విజభోజనం।

రక్షాబంధనమన్నాది చౌ
లాద్యంకురమేవచ॥

పురుషునకు కృష్ణ, అనంత, అచ్యుత, చక్రి, వైకుంఠ, జనార్దన, ఉపేంద్ర, యజ్ఞపురుష, వాసుదేవ, హరి, యోగీశ, పుండరీకాక్ష' అనువాటికి కొనను నామాసి శ్రీ। నామధృత్వా। యని చేర్చవలెను. చైత్రము మొదలు లెక్కవరుసగా చూడవలెను.

ఆడశిశువునకు

వాగ్దేవీ, పద్మావతీ, శ్రీదేవీ, సావిత్రి, భూమి, కళ్యాణి, సత్యభామా, పుణ్యవతి, రూపవతి,ఇందుమతి, చంద్రావతి, లక్ష్మి, ఈనామములకు కొనను నామ్న్యసి శ్రీ యనియు 'నామధృత్వాదీర్ఘాయుష్మతీ భవ శతాయుష్మతీ భవ వర్ధస్వ' యనియు చెప్పవలెను. మార్గశిరము మొదలుకొని లెక్కపెట్టవలెను.

నామకరణము మొదలుగా నాభ్యుదయకమున్ను పుణ్యాహ వాచనమున్ను, బ్రాహ్మణ సంతర్పణమున్ను,

అన్నప్రాశనము మొదలు రక్షాబంధనమున్ను, చౌలము మొదలు అంకురార్పణమున్ను పుట్టినవి.

శ్లో॥ పుణ్యాహ వాచనే నామ్నిమధ్యమేవ స్వస్తివాచనే। సూత్రోక్తకాలే నామాఽస్యైత న్త్రీత్యవ్యత్సమంథవేత్।

నామకరణములో కర్మాణః పుణ్యాహమును వచ్చు నడుమనైన స్వస్తివాచనమును మాత్రము బాలుని నామమును పూర్తిగా చెప్పవలెను. తక్కిన కర్మలకు పేరు చెప్పనక్కరలేదు.

శ్లో॥ అమంత్రకాతు కార్యేయం స్త్రీణామావృదశేషతః॥ సంస్కారార్థం శరీరస్యయథాకాలం యథాక్రమం॥

స్త్రీలకు కూడ చౌలాన్తమువరకును శరీరసంస్కారము అమంత్రకముగా పురుషునకు చెప్పిన కాలములయందే చేయవలెను. హోమములు లేవు.

సూ॥ దశమ్యాముత్థితాయాగ్ స్నాతాయాం పుత్రిస్యనామ దధాతి పితా మాతేతి॥

పదియవరోజున తెల్లవారుజామున సూతికాగృహమునుండి వచ్చి స్నానము చేసి భార్య సిద్ధముకాగా కుమారునకు తల్లిదండ్రులు నామకరణము చేయవలెను.

సూ॥ ద్వ్యక్షరం చతురక్షరం వా నామ పూర్వమాఖ్యాతోత్తరం। దీర్ఘాభినిష్ఠానాంతం ఘోషవదాద్యంతరంతస్థం॥ అపివా

రెండుగాని నాలుగాని వరి అక్షరములుండునట్లు వార్ధాః గిర్ధాః। అనిగాని, ద్రినోదాః। వసోదాః। హిరణ్యదాః। యువతిదాః। అనియుగాని ఇట్టి నామములనుంచవలెనని భాష్యకారులు చూపియున్నారు. అట్లు కాకుండినచో,

యస్మిన్ స్విత్యస్య వర్గస్యాత్ప్రది ప్రతిష్ఠితమితిహి బ్రాహ్మణాః

'సు' అను అక్షరము మొదలుగల నామములు మూడక్షరములైనను "ద్వ్యక్షరం చతురక్షరం వా" అనుసూత్రమునకు భంగము కాదు గనుక, సుదాముడు, సుద

ర్మనుడు, మొదలగు నామము లుం
వచ్చును.

అయుజాక్షరం కుమార్యాః॥

ఋష్యనూకం దేవతానూకం వా॥

స్త్రీ నామమునకు బేసి యక్షరములు, వసిష్ఠుడు, నారదుడు, అను ఋషి నామములుగాని, విష్ణువు, శివుడు, అను దేవతా నామములుగాని యుంచవచ్చును.

యథా వై షాం పూర్వ పురుషాణాం నామానిస్యుః॥

యజ్ఞశర్మ, సోమశర్మ, మొదలగు తండ్రి తాత మొదలగు వారి నామము లుంచమని బోధాయనులు చెప్పుచున్నారు.

సమాప్తము.

అన్నప్రాశనమ్



క. అన్నప్రాశనకర్మను
గ్రన్నన నవతంతువులను గంకణ మొకటిన్
బన్నుగ దధి మధు ఘృతములు
నన్నము. మున్. జేర్చి చేయు మాచమనంబున్.

ఆచమ్య=శ్రీప్రీత్యర్థం మమకుమారస్యాన్నప్రాశనాఖ్యం కర్మ కరిష్యమాణః—పుణ్యాహం వాచయిత్వా॥

ఏవం=శ్రీప్రీత్యర్థం మమకుమారస్యాన్నప్రాశనాంగత్వేన రక్షార్థం రక్షాబంధనం కరిష్యే॥ పూజాం కృత్వా॥ బృహత్సామేతి మంత్రేణ వటోః కంకణం బధ్వా॥

ఏవం—ప్రీత్యర్థం మమకుమారస్యాన్నప్రాశనాంగత్వే నతూష్ణీమాచమనాధికార సిధ్యర్థం నవతంతుధారణం కరిష్యే॥ నవతంతుదేవతాభ్యో నమః। ధ్యానావాహనాదిషోడశోపచారపూజాం కృత్వా॥

నా కుమారునికి అన్నప్రాశనావయవముగుటచే రక్షాబంధనమును గట్టుచున్నానని పూజచేసి బృహత్సామ యను మంత్రముచేత వటువు కుడిచేతికి కంకణము కట్టవలెను.

నాకుమారునకు అన్నప్రాశనాంగముగుటచేత మంత్రములేనియాచమనముచేయ నధికారమునిమిత్తము ఉపవీతమువంటి తొమ్మిదిపోగులదారమును ధరియింప జేయుచున్నానని షోడశోపచారపూజ నొనర్చి క్రిందిమంత్రము చెప్పి, నవతంతువున వటువు మెడయందుపవీతమువలె వేయవలెను.

మం॥ నవోనవో భవతి జాయమానో౽హ్నాం కేతురుషసామేత్యగ్రే।
భాగం దేవేభ్యో విదధాత్యాయన్ప్రచంద్రమాస్తిరతి దీర్ఘమాయుః॥

తూష్ణీమాచమ్య॥ బ్రాహ్మణాన్భోజయిత్వా౽౽శిషో వాచయిత్వా॥ — పిల్లవానిచే నమంత్రకముగ నాచమనము చేయింపవలెను. అభ్యుదయకమును కర్మణః పుణ్యాహమున్ను చేయవలెను.

ప్రాణానాయమ్య = ప్రీత్యర్థం ఇమం = కుమారమన్నప్రాశనేన కర్మణా సగ్గ్ంస్కరిష్యే॥ — ఈ శ్రీనివాసుడను కుమారుని అన్నప్రాశన మను కర్మచేత సంస్కరించు చున్నాను.

సూ॥ దధి మధుఘృతమోదనమితి సగ్గ్ం సృజ్యా౽వదాయోత్తరైర్మంత్రైః కుమారం ప్రాశయిత్వా॥ — పెరుగు, తేనె, నెయ్యి, అన్నముల నొకపాత్రయందు కలిపి దానినుండి తీసుకొని ముందుమంత్రములు చెప్పి కుమారుని ప్రాశన చేయించవలెను.

మం॥ భూరపాం త్వౌషధీనాగ్ం రసం ప్రాశయామి శివాస్త ఆప ఓషధయస్సంత్వనమీవాస్త ఆప ఓషధయస్సంతు శ్రీనివాసశర్మన్ ॥౧॥
భువోపాం త్వౌషధీనాగ్ం రసం ప్రాశయామి శివాస్త ఆపఓ = శర్మన్ ॥౨॥
సువరపాం త్వౌషధీనాగ్ం రసం ప్రాశయామి శివాస్త = శర్మన్ ॥౩॥
భూర్భువస్సువరపాం త్వౌషధీనాగ్ం రసం ప్రాశయామి శివా = శ్రీనివాస శర్మన్ ॥౪॥

సూ॥ సకృదేవ కుమారం ప్రాశయేత్॥ — ప్రాశనము కొన నొక్కమారే చేయించవలెను.

శ్రీ గురి[illegible] మార్గేణ [illegible] నత్వేత్॥

[illegible] ప్రాశన ద్రవ్యము[illegible] కల్పించుచు [illegible] నడిగొందరందురు. గానియాచారములేదు.

— కారికలు —

సూ॥ అన్నప్రాశనో౽ధిమస్థితమాసి బ్రాహ్మణా న్భోజయిత్వా౽౽శిషో వాచయిత్వా॥

పుట్టినరోజు మొదలు ఆరవమాసమందు అభ్యుదయికము కర్మణః పుణ్యాహమున్ను చేసి పిమ్మట నామకరణము చేయవలెను.

శ్లో॥ సీమంతోన్నయనే కర్మణ్యన్న ప్రాశన చౌలయోః। ఉపాయనేచ గోదానే చాన్యేష్వపి విశేషతః॥

సీమంతమందును అన్నప్రాశనమందును, చౌలమందును, ఉపనయనమందును, గోదానమందును, ముందుగనే అభ్యుదయిక కర్మణః పుణ్యాహవాచనములు చేయవలెను.

[illegible] బ్రాహ్మణాన్భోజ[illegible] సూత్రే [illegible] బ్రాహ్మణాన్భోజయిత్వేతి యదుక్తం [illegible] తాభ్యుదయ శ్రాద్ధ మిత్యేవమవగమ్యతే। ఆశిషో వాచయిత్వేతి పుణ్యాహం కర్మణాన్నిత్తం॥

ముందు దాభ్యుదయికము పిమ్మట కర్మణః పుణ్యాహము వచ్చుచుండును. "బ్రాహ్మణాన్భోజయిత్వా" అని వచ్చినప్పుడెల్ల నాభ్యుదయికమనిన్ని "ఆశిషోవాచయిత్వా" అని వచ్చినప్పుడెల్ల కర్మణః పుణ్యాహమనిన్ని తెలుసుకొనవలెను.

వటోస్తు దక్షిణే హస్తే బృహత్సామేతి మంత్రితః। బధ్నీయాత్కంకణం చౌలే ప్రాశనే చోపనాయనే॥

స్నాతక చౌల అన్నప్రాశన ఉపనయనములందు "బృహత్సామ" అను మంత్రము చెప్పి వటుని కుడిచేతికి కంకణము కట్టవలెను.

సంపూర్ణము.

చౌలమ్

(జుట్టునకు చేయుసంస్కారము.)

గీ॥ చౌలమున నుష్ణశీతల • జలయుగంబు
వృషభవిష్ఠము నేదుముల్ • వ్రీహి, తిళలు
మేదికాయలగుత్తియు • మూఁడు దర్భ
కట్టలును గంకణముఁ గూర్పు • కార్యవాది॥

గీ॥ అంకురార్పణకు బసూరా • న్యమ్ములు వావ
పాలుఁ గంకణద్వయమును • దారికల్లను
వ్యంజనముఁ బుట్టమట్టియు • వలయు పిది
తద్వి మొనరింపు ముందుగా • తవ్యతత్వ॥

ఆచమ్య=శ్రీప్రీత్యర్థం మమకుమారస్య చౌలనకర్మణాపగ్నిసంస్కారిష్య మాణః=పుణ్యాహంవాచయిత్వా॥ ఏవం=శ్రీప్రీత్యర్థం చౌలకర్మాంగత్వేన రక్షార్థం రక్షాబంధనం కరిష్యే॥ పూజాం కృత్వా॥ బృహత్సామ=రక్షా॥ కంకణం బధ్వా॥

(రక్షాబంధనమున్ను, యజ్ఞోపవీతమున్ను, పవిత్రసమస్తకూ పూజ చేసి ధరింపవలసియుండును. వటుడే ధరించవలెను.

ఏవం=శ్రీప్రీత్యర్థం చౌలకర్మాంగ త్వే నాంకురారోపణాఖ్యం కర్మకరిష్యే॥

అంకురారోపణమ్

—··▭▭▭··—

(మొక్కలను మొలపించుట.)

ఏవం = ప్రీత్యర్థం మమకుమారస్య చౌలోపనయనాం గకర్తే నాంకురారోపణాఖ్యం కర్మకరిష్యే॥

శుద్ధప్రదేశే భూమిర్భూ మ్నేతి భూమి మభిమంత్ర్య॥ } శుచిప్రదేశమును భూమిర్భూమ్నా యను అనువాకముతో భూమి నభిమంత్రిణ చేయవలెను.

(మామిడికొమ్మతో పుట్టమట్టి నభిమంత్రించుటాచారముగా నున్నది.)

మం॥ భూమిర్భూమ్నా ద్యౌర్వరిణాంతరిక్షం మహిత్వా। ఉపస్థేతే దేవ్యదితేగ్నిమన్నాదమన్నాద్యాయాదధే। ఆయం గౌః పృశ్నిరక్రమీద సనన్మాతరం పునః। పితరం చ ప్రియంత్సువః। త్రింశం ద్ధామవిరాజతివాక్పతంగాయశిశ్రియే। ప్రత్యస్యవహాద్యుభిః। అస్యప్రాణాద పానత్యంతశ్చరతిరోచనా। వ్యఖ్యన్మహిషస్సువః। యత్త్వా క్రుద్ధః పరోవపమన్యు నాయదవర్త్యా। సుకల్పమగ్నే తత్తవపున స్త్వోద్దీపయామసి। యత్తే మన్యుపరోప్తస్య పృథివీ మనుదధ్వసే। ఆదిత్యా విశ్వే తద్దేవా వసవశ్చసమాభరన్। మనోజ్యోతిర్జుషతామాజ్యం విచ్ఛిన్నం యజ్ఞం

సమిమం దధాతు । బృహస్పతిస్తనుతామిమంనో విశ్వే దేవా ఇహమాదయ
న్తాం । సప్త తే అగ్నే సమిధస్సప్త జిహ్వాస్సప్త ఋషయస్సప్త ధామప్రియాణి॥
సప్త హోత్రాస్సప్తధా త్వా యజంతి సప్త యోనీరాపృణస్వా ఘృతేన । పున
రూర్జానివర్తస్వ పునరగ్న ఇషాయుషా । పునర్నః పాహి విశ్వతః । సహరయ్యా
నివర్తస్వాగ్నే పిన్వస్వ ధారయా । విశ్వప్స్నియా విశ్వతస్పరి । లేకస్సలేకస్సులే
కస్తేన ఆదిత్యా ఆజ్యం జుషాణా వియంతు కేతస్సకేతస్సుకేతస్తేన ఆది
త్యా ఆజ్యం జుషాణా వియంతు వివస్వాగ్ం అదితిర్దేవజూతిస్తేన ఆదిత్యా
ఆజ్యం జుషాణా వియంతు॥

మావోరిషత్ఖనితేతి భూమిం ఖనతి॥
(యీ మంత్రము చేత భూమిని (పుట్టమట్టిని) త్రవ్వవలెను.)
మం॥ మావో రిషత్ఖనితా యస్మై చాహం ఖనామివః । ద్విప
చ్చతుష్పదస్మాకగ్ం సర్వమస్త్వనాతురం॥

అప ఉప స్పృశ్య॥ భూమి ర్ధేనురితి మృద మభి మంత్ర్య॥ — ఉదకమును ముట్టుకోవలెను. యీ మంత్రము చెప్పి త్రవ్విన మట్టిని అభిమంత్రించవలెను.

మం॥ భూమిర్ధేను ర్ధరణీలోకధారిణీ॥
సూ॥ ఉద్ధృతా సీతిమృద ముద్ధృత్య॥
(యీ రెండు మంత్రములచే దోసిటిలో మట్టి నెత్తవలెను.)

మం॥ ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శతబాహునా। మృత్తికే హన మే పాపం యన్మయా దుష్కృతం కృతం। మృత్తికే బ్రహ్మదత్తాసి కాశ్యపేనాభిమంత్రితా। మృత్తికే దేహి మే పుష్టిం త్వయి సర్వం ప్రతిష్ఠితం। మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మే నిర్ణుద మృత్తికే। త్వయా హతేన పాపేన గచ్ఛామి పరమాం గతిం॥ ఓం॥

సూ॥ ప్రణవేన మృదం పూరయిత్వా॥ — యిట్లు అయిదుసార్లును మట్టినిత్తి ఓంకారముతో పాలికలయం దుంచవలయును.

సూ॥ పాలికాసు కించిత్కించిదుదకగంధం ప్రోక్ష్య॥ యాజాతా ఓషధయ ఇత్యనువాకేన కాంస్యపాత్రే ధాన్యాని మిశ్రిత్య క్షీరేణ ప్రక్షాళ్య॥ — పాలికలయం దుదకము కొంచెము కొంచెము చల్లి 'యాజాతా' అను వను వాకమును చెప్పుచు ఓషధులను కంచుపాత్రయందు కలిపి పాలతో తడుపుచుండవలెను.

మం॥ యాజాతా ఓషధయో దేవేభ్యస్త్రియుగం పురా। మందామి బభ్రూణామహగ్ంశతం ధామాని సప్త చ। శతం వో అంబ ధామాని సహస్రముత వోరుహః। అథా శతక్రత్వో యూయమిమం మే అగదం కృత। పుష్పావతీః ప్రసూవతీః ఫలినీరఫలా ఉత। అశ్వా ఇవ సజిత్వరీర్వీరుధః పారయిష్ణవః। ఓషధీరితి మాతరస్తద్వో దేవీరుపబ్రువే। రపాగ్ంసి విఘ్నతీరితరపః॥ చాతయమానాః। అశ్వత్థే వో నిషదనం పర్ణే వో వసతిః కృతా। గోభాజ ఇత్కిలాసథ

యాన్యవత్వపూరుష। యదహం వాజయన్నిమా ఓషధీర్హస్త ఆదధే। ఆ
త్మా యక్ష్మస్య నశ్యతి పురా జీవగృభో యథా। యదోషధయస్సంగచ్ఛన్తే
రాజానస్సమితావివ। విప్రస్స ఉచ్యతే భిషగ్రక్షోహామీవచాతనః। నిష్కృ
తిర్నామ వో మాతాథా యూయగ్గ్స్థ సంకృతీః। సరాః పతత్రిణీః॥ స్థన యదామ
యతి నిష్కృథ। అన్యా వో అన్యామవత్వన్యాన్యస్యా ఉపావత। తాస్సర్వాః
ఓషధయస్సంవిదానా ఇదం మే ప్రావతా వచః। ఉచ్ఛుష్మా ఓషధీనాం గావో గో
ష్ఠాదివేరతే। ధనగ్ం సనిష్యన్తీనామాత్మానం తవ పూరుష। అతి విశ్వాః
పరిష్ఠాస్తేన ఇవ వ్రజమక్రముః। ఓషధయః ప్రాచుచ్యవుర్యత్కించ తను
వాగ్ం రపః। యాః। త ఆతస్థురాత్మానం యా ఆవివిశుః పరుః పరుః।
తాస్తే యక్ష్మం విబాధన్తాము గ్రో మధ్యమశీరివ। సాకం యక్ష్మ ప్రప
త శ్యేనేన కికిదీవినా। సాకం వాతస్య ధ్రాజ్యా సాకం నశ్య నిహాకయా।
అశ్వావతీగ్ం సోమవతీమూర్జయన్తీముదోజసం। ఆవిత్సి సర్వా ఓషధీ
రస్మా అరిష్టతాతయే। యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పి
ణీః। బృహస్పతిప్రసూతాస్తా నో ముంచన్త్వగ్ంహసః। యాః॥ ఓష
ధయస్సోమరాజ్ఞీః ప్రవిష్టాః పృథివీమను। తాసాం త్వమస్యుత్తమా
ప్రణో జీవాతవే సువ। అవపతన్తీరవదన్దివ ఓషధయః పరి। యం జీవ

యత్స్వనథపూరుషం। యదహం వాజయన్నిమా ఓషధీర్హస్త ఆదధే।
ఆత్మా యక్ష్మస్య నశ్యతి పురా జీవగృభో యథా। యదోషధయస్సంగచ్ఛంతే
రాజానస్సమితావివ। విప్రస్స ఉచ్యతే భిషగ్రక్షోహామీవచాతనః। నిష్కృ
తిర్నామ వో మాతాథా యూయగ్గ్ స్థ సంకృతీః। సరాః పతత్రిణీః స్థన యదా
మయతి నిష్కృథ। అన్యా వో అన్యామవత్వన్యాన్యస్యా ఉపావత। తాస్సర్వా ఓ
షధయస్సంవిదానా ఇదం మే ప్రావతా వచః। ఉచ్ఛుష్మా ఓషధీనాం గావో గో
ష్ఠాదివేరతే। ధనగ్ం సనిష్యంతీనామాత్మానం తవ పూరుష। అతి విశ్వాః
పరిష్ఠాస్తేన ఇవ వ్రజమక్రముః। ఓషధయః ప్రాచుచ్యవుర్యత్కించ తను
వాగ్ం రపః। యాః॥ తఆతస్థురాత్మానం యా ఆవివిశుః పరుః పరుః।
తాస్తే యక్ష్మం విబాధంతాముగ్రో మధ్యమశీరివ। సాకం యక్ష్మ ప్రప
త శ్యేనేన కికిదీవినా। సాకం వాతస్య ధ్రాజ్యా సాకం నశ్య నిహాకయా।
అశ్వావతీగ్ం సోమవతీమూర్జయంతీముదోజసం। ఆవిత్సి సర్వా ఓషధీ
రస్మా అరిష్టతాతయే। యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పి
ణీః। బృహస్పతి ప్రసూతాస్తా నో ముంచంత్వగ్ం హసః। యాః॥ ఓష
ధయస్సోమరాజ్ఞీః ప్రవిష్టాః పృథివీమను। తాసాం త్వమస్యుత్తమా
ప్రణో జీవాతవే సువ। అవపతంతీరవదన్దివ ఓషధయః పరి। యం జీవ

మశ్చిన్నవామునన సరిష్యాతి పూరుషః । యాశ్చేదము పశృణ్వంతి యాశ్చదూరం పరాగతాః । ఇహసంగత్య తాస్సర్వా అస్మై సం దత్త భేషజం । మావోరిషత్ఖనితా యస్మైచాహం ఖనామివః । ద్విపచ్చతుష్పదస్మాకగ్ం సర్వమస్త్వనాతురం । ఓషధయస్సం వదంతే సోమేనసహరాజ్ఞా । యస్మైకరోతి బ్రాహ్మణస్తగ్ం రాజన్పారయామసి॥

బ్రహ్మజజ్ఞానం ప్రజాపతే పర్వదేశానితి మధ్యమ పాలికాయాం॥	ఈ రెండు మంత్రములు చెప్పి మధ్యమపాలికయం దోషధుల చల్లవలెను.

మం॥ బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాద్విసీమతస్సురుచో వేన ఆవః । సబుధ్నియా ఉపమా అస్య విష్ఠాః సతశ్చయోనిమసతశ్చవివః॥ ప్రజాపతే నత్వదేతాన్యన్యో విశ్వా జాతాని పరితా బభూవ । యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు వయగ్గ్ స్యామ పతయో రయీణాం॥

యతఇంద్రభయామహే స్వస్తిదావిశస్పతిరితి ప్రాచ్యాం॥	ఈ రెండు మంత్రములతో పూర్వపాలికయందు చల్లవలెను.

మం॥ యతఇంద్రభయామహే తతో నో అభయంకృధి । మఘవచ్ఛగ్ధితవతన్నఊతయే విద్విషోవిమృధోజహి । స్వస్తిదావిశస్పతిర్వృత్రహావిమృధోవశీ । వృషేంద్రః పురఏతునస్స్వస్తిదాఅభయంకరః॥

యమాయసోమమిమం యమేతిదక్షిణస్యాం॥	ఈ రెండు మంత్రములను చెప్పి దక్షిణ పాలికయందు చల్లవలెను.

మం॥ యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతా హవిః। య
మగ్ం హ యజ్ఞో గచ్ఛత్యగ్నిదూతో అరంకృతః॥ ఇమం యమప్రస్తరమా
హి సీదాంగిరోభిః పితృభి స్సంవిదానః। ఆ త్వా మన్త్రాః కవిశస్తా వహం
త్వేనా రాజన్ హవిషా మాదయస్వ॥

